నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## నేవల్ యాంటీ-షిప్ మిస్సైల్

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో), భారత నావికాదళం ఫిబ్రవరి 25న చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ITR) నుంచి భారత్‌లో తయారు చేసిన మొట్టమొదటి నేవల్ యాంటీ-షిప్ క్షిపణి (NASM-SR)ని విజయవంతంగా పరీక్షించాయి. ఈ క్షిపణిని డీఆర్‌డీవో రీసెర్చ్ సెంటర్ ఇమారత్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ల్యాబొరేటరీ, హై ఎనర్జీ మెటీరియల్స్ రీసెర్చ్ ల్యాబొరేటరీ, టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ ల్యాబొరేటరీ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి.

nipuna
Every Wednesday Free Supplement
03.
26 మార్చి 2025
పేజీలు 8

# ఇంటిగ్రేటెడ్ కోర్సు.. ఐఐఎంలలో ఐపీఎం



**ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ (IPM) కోర్సుకు ప్రాముఖ్యం బాగా పెరుగుతుంది. విద్యార్థులు మేనేజ్‌మెంట్ వైపు మక్కువ చూపుతున్నారు. ఈ ప్రోగ్రాంను IIM ఇండోర్ ప్రారంభించింది. చాలా సంవత్సరాలు ఇండోర్ మాత్రమే ఈ కోర్సును నిర్వహించింది. తరువాత ఇతర IIMలలోనూ దీన్ని ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం గురించి వివరంగా తెలుసుకుందాం..**

- దేశంలో 21 ఐఐఎంలు ఉన్నాయి. వాటిలో ఆరు వరకు ఈ ఐపీఎం కోర్సును అందిస్తున్నాయి. రెండు ఐఐఎంలు బ్యాచిలర్ ప్రోగ్రామ్స్‌ని ప్రారంభించాయి. మరో రెండు సమ్మర్ ఫౌండేషన్ కోర్సులను అందిస్తున్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని ఈ ప్రోగ్రాంను 12వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు అందించే అవకాశముంది.

### ఐఐఎం రోహతక్

- ఐఐఎం ఇండోర్ తరువాత ఐఐఎం రోహతక్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్‌ను ఆరంభించింది. దీనిలో ప్రవేశాల కోసం ప్రత్యేకమైన పరీక్ష నిర్వహిస్తారు.
- 5 సంవత్సరాల ప్రోగ్రాం విజయవంతంగా పూర్తి చేసిన తరువాత IIM రోహతక్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ (BBA+MBA) డిగ్రీని అందజేస్తుంది. విద్యార్థులు మాస్టర్ డిగ్రీ పొందాలంటే తగిన మార్కులు తెచ్చుకోవాలి. ప్రోగ్రాం చివరి రెండు సంవత్సరాలకు అర్హత కలిగి ఉండటానికి మూడో సంవత్సరం చివరిలో కనీసం 5 CGPAను నిలబెట్టుకోవాలి. 5 కంటే తక్కువ, 4 కంటే ఎక్కువ CGPA ఉన్న విద్యార్థులకు BBA డిగ్రీని అందజేస్తారు. ఆ తరువాత వారిని కంటిన్యూ చెయ్యరు. ఎగ్జిట్ అవకాశం కూడా ఉంటుంది. ఎగ్జిట్ అవాలనుకున్నవారికి కూడా BBA డిగ్రీని అందజేస్తారు.
- ఈ ప్రోగ్రాం మొత్తం 15 టర్మ్‌లు 5 సంవత్సరాల వ్యవధిలో జరుగుతుంది. ప్రతి సంవత్సరంలో మూడు టర్మ్స్ ఉంటాయి. ప్రతి టర్మ్‌కి సుమారు 3 నెలల వ్యవధి ఉంటుంది. మొత్తం ప్రోగ్రాం రెండు భాగాలుగా విభజించారు. మొదటి భాగంలో ఫౌండేషన్ కోర్సులు, రెండో భాగంలో మేనేజ్‌మెంట్ కోర్సులుంటాయి.
- ప్రతి అకడమిక్ సంవత్సరాంతంలో ఇంటర్న్‌షిప్‌లను చేయాలి.

### ఫీజు

- మొదటి మూడు సంవత్సరాలు సంవత్సరానికి రూ. 6.22 లక్షలు ఉంటుంది. మెస్ ఫీ రూ. 64,000 వరకు ఉంటుంది. చివరి రెండు సంవత్సరాలు MBA వాళ్లకు ఉన్నట్టే ఫీజు ఉంటుంది.

### ఎంపిక విధానం

- Aptitude test includes Quantitative ability, Logical Reasoning, and Verbal Ability. 40 Questions from each section, and around 40 minutes per section. So, 120 Questions, in a total of 120 minutes. During the exam, check in the instructions, if the exam has a sectional time limit. The test has negative marking. +4 for correct answer, -1 for incorrect answer.
- Students who are shortlisted from the written test will be called for a Personal interview. In PI you will be tested on your academics, communication skills and general awareness.
- The final result is calculated by following a weightage for different criteria. Aptitude test 55%, PI 15%, 10th scores 10%, 12th scores 20% weightage.
- For the coming academic year, the program has 198 seats.
- The application fee for the exam is Rs 4937.

  Important Dates

  Application last date: April 11

  Exam date: May 5th

  Website: https://www.iimrohtak.ac.in/

### IIM బోధ్ గయా

- ఇది 2021 అకడమిక్ సంవత్సరంలో IPM ప్రోగ్రాం ప్రారంభించింది. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీ అందజేస్తారు. మొదటి మూడు సంవత్సరాల అకడమిక్ రిక్వైర్‌మెంట్లు పూర్తిచేసిన వారు ప్రోగ్రామ్‌ను విడిచిపోతే వారికి బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (BBM) డిగ్రీ అందజేస్తారు. సీట్ ఇన్‌టేక్ 120
- రెండో సంవత్సరం చివరలో రూరల్ అండ్ సోషల్ ఇమ్మర్షన్ ఇంటర్న్‌షిప్ కచ్చితంగా ఉంటుంది. ప్రోగ్రాం ఆరో సెమిస్టర్‌లో IPM ప్రోగ్రాం తరువాతి దశలో తమ స్పెషలైజేషన్‌ను ఎంచుకునే అవకాశం ఉంటుంది.

  Website: iimbg.ac.in

### ఐఐఎం జమ్మూ

- దీనిలో ఐదు సంవత్సరాల రెసిడెన్షియల్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను సైన్సెస్, సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్ కోర్సుల సమ్మేళనంతో వ్యూహాత్మకంగా రూపొందించారు. సీట్లు 140 వరకు ఉన్నాయి.
- రెండో సంవత్సరంలో సోషల్, కార్పొరేట్ ఇంటర్న్‌షిప్ పూర్తి చేస్తారు. మూడో సంవత్సరంలో ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొన వచ్చు. ఇది మెరిట్, కోర్సు నిబంధనల ఆధారంగా ఉంటుంది. అదనంగా మూడో సంవత్సరంలో సెక్టార్-స్పెసిఫిక్ స్పెషలైజేషన్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. 3 సంవత్సరాల తరువాత ఎంబిఏ ప్రోగ్రాంతో వీరిని కలుపుతారు.
- మొదటి మూడు సంవత్సరాలు సంవత్సరానికి రూ. 6.2 లక్షల ఫీజు ఉంటుంది.

  Website: https://www.iimj.ac.in/
- IIM బోధ్ గయా, IIM జమ్మూ IPM ప్రోగ్రాంలో ప్రవేశం పొందాలంటే JIPMAT పరీక్షలో మంచి మార్కులతో కటాఫ్ క్లియర్ చేయాలి.

### జిప్‌మ్యాట్ (JIPMAT)

- The JIPMAT pattern includes 3 sections. 33 questions from Quantitative Aptitude and 33 questions from Data Interpretation and Logical Reasoning and 34 questions from Verbal Ability and Reading comprehension. It is an online exam with 100 questions. Each question carries 4 marks, with a negative marking of 1 mark. It is 2 hr 30 minute exam.
- In Quantitative Aptitude questions will be asked to test the understanding and application of various concepts up to class 10th class Mathematics. In data Interpretation and Logical Reasoning data Interpretation - Questions will be asked to test the ability to interpret from the given dataset. Logical Reasoning - Questions will be asked to test the reasoning ability. In Verbal Ability - Questions will be asked to test the basic understanding of English language; Reading Comprehension - Questions will be asked to test the ability to comprehend, interpret and infer from the given passage
- This year, the exam will be held on April 25.

### ఐఐఎం అమృత్‌సర్

- దీనిలో 2025 నుంచి ఐపీఎం ప్రోగ్రాంను అందిస్తున్నారు. IPMAT ఇండోర్ అడ్మిషన్ టెస్ట్ ద్వారా అడ్మిషన్స్ తరువాత పర్సనల్ ఇంటర్వ్యూ ఉంటుంది. ఇండోర్ అప్లికేషన్ పూర్తి చేసిన తరువాత దీనికి దరఖాస్తు చేసుకోవాలి.
- 5 సంవత్సరాల తరువాత ఇది MBA (మాస్టర్స్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) డిగ్రీ ఇస్తుంది.
- 3 సంవత్సరాల తరువాత BSQFE (బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ఇన్ క్వాంటిటేటివ్ ఫైనాన్స్ అండ్ ఎకనామిక్స్) డిగ్రీతో ప్రోగ్రాంను ఎగ్జిట్ చేసే అవకాశం ఇస్తుంది.
- దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 12.
- వెబ్‌సైట్: https://iimamritsar.ac.in/

### ఐఐఎం సిర్మౌర్

- బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (BMS)ను IIM సిర్మౌర్ ఆఫర్ చేస్తుంది. స్టాటిస్టిక్స్, గణితం, మేనేజ్‌మెంట్ సిద్ధాంతాలు, మేనేజ్‌మెంట్ వివిధ ఫంక్షనల్ ఏరియాస్, ఆర్థికశాస్త్రం, కమ్యూనికేషన్, మానసికశాస్త్రం, హ్యూమానిటీస్, సామాజిక శాస్త్రాలు, సస్టెయినబిలిటీ, పబ్లిక్ పాలసీ మొదలైన పాఠ్యాంశాలను నేర్పిస్తారు. ఈ ప్రోగ్రాం 4 సంవత్సరాలు 8 సెమెస్టర్లలో సాగుతుంది. అంతర్జాతీయ/ఉద్యోగ రంగ అనుభవం అందించేందుకు అంతర్జాతీయ ఎక్స్ఛేంజ్/ఉద్యోగ ఇంటర్న్‌షిప్ 6వ సెమిస్టర్‌లో నిర్వహిస్తారు. సంస్థ MBA ప్రోగ్రామ్‌లో భాగమయ్యే అవకాశాన్ని పొందుతారు. BMS ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన తరువాత కనీసం 8 CGPA కలిగి ఉంటే MBA ప్రోగ్రామ్‌కు ప్రమోట్ అవుతారు.
- ఫీజు నాలుగు సంవత్సరాలకు సుమారు రూ. 22.73 లక్షలు. దరఖాస్తు ఆన్‌లైన్‌లో, చివరి తేదీ ఏప్రిల్ 25.
- వెబ్‌సైట్: https://iimsirmaur.ac.in/

### ఐఐఎం రాంచీ

- ఐదు సంవత్సరాల ప్రోగ్రాం ముగిసిన తరువాత మాస్టర్స్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (MBA) డిగ్రీ ఇస్తారు. మూడు సంవత్సరాల తరువాత ఎగ్జిట్ కావాలనుకునే వారు అప్పటివరకు అందించిన ప్రోగ్రాం రిక్వైర్‌మెంట్స్ పూర్తి చేస్తే BBA డిగ్రీ ఇస్తారు.
- IIM రాంచీ IIM ఇండోర్ నిర్వహించే IPMAT స్కోర్లను మాత్రమే అడ్మిషన్స్ కోసం తీసుకుంటుంది.
- 2024-29 బ్యాచ్ కోసం IPM ఫీజు మొదటి మూడు సంవత్సరాల కోసం రూ. 15.63 లక్షలు ఉంటుంది (కాషన్ డిపాజిట్, ఆలుమ్ని ఫీ, మెస్ ఖర్చు వేరే ఉంటాయి). చివరి రెండు సంవత్సరాల ఫీజు MBA ఫీజులకు సమానంగా ఉంటుంది.
- వెబ్‌సైట్: https://iimranchi.ac.in/

### ఐఐఎం బెంగళూరు

- గత సంవత్సరం ఐఐఎం బెంగళూరు ఆన్‌లైన్ బ్యాచిలర్స్ కోర్సును ప్రారంభించింది. దీనికి ప్రత్యేకంగా ఎంట్రన్స్ టెస్ట్ ఉంటుంది.
- డిజిటల్ బిజినెస్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (BBA DBE) కోర్స్ ద్వారా డిజిటల్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, లీడర్‌షిప్ స్కిల్స్ నేర్పిస్తారు.
- వెబ్‌సైట్: https://dbe.iimb.ac.in/

## How to prepare for IPMAT Rohtak & JIPMAT?

- Verbal ability section includes different types of questions related to Vocabulary, Grammar, Sentence completion etc. Reading comprehension is another major aspect. Students have to improve their read ing skills to do well in comprehension, as it is highly possible to score in it if you work on your skill. Vocabulary needs to be memorised, Grammar rules have to be practised. Any other question types like Parajumbles etc can be practised too.
- Quantitative aptitude section, though it is said to be of 10 level, the concepts need to be mastered. Great practice is required in the standard chapters of Algebra, Arithmetic and Geometry.
- Logical reasoning section tests reasoning skills. Critical thinking and analytical skills are essential. Statement based, Paragraph based reasoning questions, puzzles, blood relations, coding decoding, sequences, directions etc have to be practice. Analytical reasoning needs practice, while critical reasoning needs development of thinking ability.
- Data Interpretation needs fundamental concepts of Percentages, Ratios etc as learnt in Quant. The data sets need to be carefully read and solved. Picking the right sets and solving is important.

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 7386660269
www.gyanville.in

